విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

మండల దళిత సంఘాల నేతల హర్షం

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పేరిట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం విజయవాడలో ఏర్పాటు చేయటం హర్షణీయమని మండల దళిత సంఘాల నేతలు దేబార్కి కిరణ్, బోర అప్పారావు, చెలికాని బంగారయ్య, ఉల్లి దేముడు నాయుడు, గుడివాడ అప్పారావు తదితరులు అన్నారు. మండల కేంద్రం వేపాడలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 125 అడుగుల పొడవు గల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయటమే కాకుండా ఈ నెల 19న అట్టహాసంగా ప్రారంభోత్సవం జరిపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం శుభపరిణామమని కొనియాడారు.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో చూపిన శ్రద్ధ దళిత సంక్షేమంపై కూడా చూపితే వైసీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితోనే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని దళితలంతా భావిస్తారని కిరణ్ తదితరులు స్పష్టం చేశారు. అలాగే దళితులపై సామాజిక న్యాయం చూపినట్లైతే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ఎందుకు రద్దు చేశారని వారు ప్రశ్నించారు. ప్రపంచ మేధావి అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను గౌరవించడంతో పాటు దళితుల అభ్యున్నతి కోసం రద్దు చేసిన అన్ని పథకాలను పునరుద్ధరించి ఆర్థిక పరిపుష్టి కల్పించాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు.

అరకు వ్యాలీలో ఈ నెల 20న నిర్వహించనున్న "రా-కదలిరా" బహిరంగ సభను విజయవంతం చేయండి

నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చౌదరీ బాబ్జీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : అరకు వ్యాలీలో ఈనెల 20న నిర్వహించ నున్న రా కదలి రా బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీ లకులు చౌదరి బాబ్జి పిలుపు నిచ్చారు. శృంగవరపు కోట మండల కేంద్రం లోని శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సూచనల మేరకు శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో నాయుడు ఇంటి వద్ద బుధవారం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చౌదరి బాబ్జీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ "ఏపీ ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను, దౌర్జన్యాలను, అక్రమాలను ఎత్తి చూపేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లిరా కదలిరాలి కార్యక్రమాన్ని ప్రారంభించారని, దానిలో భాగంగా ఈ నెల 20వ తేదీన అరకు వ్యాలీలో నిర్వహించనున్న లిరా కదిలి రాలి బహిరంగ సభకు ఎస్.కోట నియోజకవర్గం నుండి రెండు వేల మందితో పాల్గొని, సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు సభలకు వచ్చే జనాన్ని చూసి తాడేపల్లి పిల్లిలో వణుకుడు మొదలైందని, రాబోయేది తెలుగుదేశం - జనసేన ప్రభుత్వమేనని" ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షులు కోనేదం మల్లేశ్వరరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, మాజీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఛైర్మెన్ కనిశెట్టి ఈశ్వరరావు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, యువత పెదగాడ రాజు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంఛార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలి

అవగాహన సమావేశంలో ఆర్టీసీ డీఎం రమేష్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆర్టీసీ డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలి. అలాగే మద్యపానం, ధూమపానం వంటి దుర్వాసనలకు దూరంగా ఉండాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రమేష్ పిలుపునిచ్చారు. ఆర్టీసీలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా స్థానిక ఆర్టీసీ డిపోలో రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె.రమేష్ బుధవారం తెలియపరిచారు. ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 14వ తేదీ వరకు నెల రోజులు పాటు ప్రతి రోజు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని అందులో భాగంగా ఇరువురు డ్రైవర్లను సేఫ్టీ డ్రైవింగ్ శిక్షణ నిమిత్తం విజయనగరంలోని జోనల్ శిక్షణా కళాశాలకు పంపించినట్లు, గురువారం 18న గ్యారేజ్ నుంచి ఒక బ్రేక్స్ మెకానిక్, ఎలక్ట్రీషియన్ (మెకానిక్) మొత్తం ఇద్దరినీ శిక్షణ నిమిత్తం పంపుచున్నట్లు చెప్పారు. అలాగే ప్రతి రోజు డిపో సిబ్బందికి రహదారి భద్రత గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలియచేసారు. డ్రైవర్లు, పలువురు సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమం డిపో మేనేజర్ ప్రమాదాల నివారణకు తీసుకో వలసిన జాగ్రత్తలు వివరించారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక

విశాలాంధ్ర - తెర్లాం : మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో బుధవారం ఎం పీడీఓ ఎస్. రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక 2 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోడానికి భారత రాజ్యాంగం 73వ సవరణ ద్వారా 11వ షెడ్యూల్లో గ్రామ పంచాయతీలకు గల 29 అంశాలకు సంబంధించిన పనులు మరియు మౌలిక సేవల కల్పన ద్వారా ఆర్థిక అభివృద్ధి మరియు సామాజిక న్యాయం సాధించడం అనేది గ్రామపంచాయతీల యొక్క ప్రాథమిక విధి అని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, స్థానికీకరణ యొక్క ప్రాధాన్యతను సాధించడానికి 1. పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధుల గ్రామం 2. ఆరోగ్యకరమైన గ్రామం 3.బాలల స్నేహపూర్వక గ్రామం 4. సమృద్ధిగా నీరు వున్న గ్రామం 5.పరిశుభ్ర మరియు హరిత గ్రామం 6. స్వయం సమృద్ధి, మౌళిక సదుపాయాలు కలిగిన గ్రామం 7. సామాజిక న్యాయం మరియు సామాజిక భద్రత కలిగిన గ్రామం 8. సుపరిపాలన కలిగిన గ్రామం 9. మహిళల స్నేహపూర్వక గ్రామం తదితర అంశములపై శిక్షణా కార్యక్రమం టి.ఓ.టి.లతో నిర్వహించడం జరిగింది.

గ్రామాభివృద్ధి ప్రణాళికపై అవగాహన ఉండాలి

ఎంపీడీవో సతీష్

విశాలాంధ్ర - జామి : పంచాయతీ పాలనలో గ్రామాభివృద్ధి ప్రణాళిక కీలకమైనదని ఎంపిడివో ఎం.సతీష్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్య దర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లకు గ్రామ అభివృద్ది ప్రణాళికపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో తొలిరోజున జెడ్పిటిసి గొర్లె సరయు హాజ రయ్యారు. పంచాయతీల అభివృద్ది సిబ్బందిపై ఆధారపడి ఉందని, గ్రామాలలో పరిస్థితిలను, సమ స్యలను సిబ్బంది అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ఎవో నరసింహం, ఇవోపిఆర్‌డి శ్రీదేవి, ఉపాధి ఎపివో కిరణ్మయి, పలు మండల అధికారులు పలు విషయాలపై సిబ్బందికి వివరించారు.

గిరిజనుల సమస్యల పరిష్కారంలో వైకాపా ప్రభుత్వం విఫలం

జనసేన నేత గురాన అయ్యులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనసేన నేత గురాన అయ్యులు ఆరోపించారు. ఇకనైనా పట్టించుకోకపోతే తీవ్రంగా ఉద్య మిస్తా మని హెచ్చరించారు. బుధవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ జిల్లాలో శృంగవరపు కోట మండలం మూలబొడ్డవర పంచాయితీ శివారు చిట్టెంపాడుకు చెందిన మాదల గంగులు ఎదుర్కొన్న హృదయ విదారక సంఘటన తీవ్రంగా కలచివేసిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య పరిస్థితులకు ఈ ఘటన అద్దం పడు తోందన్నారు. రోజుల వ్యవధిలో కుమారుడుని, భార్యను కోల్పోయిన గంగులు..తన భార్య మృతదేహాన్ని ద్విచక్రవాహనంపైన కొద్దిదూరం, డోలీపైన మరికొంత దూరం అవస్థలు పడి

స్వస్థలానికి తీసుకెళ్లడం రాష్ట్రంలో మారుమూల గిరిజనులు ఎదుర్కొంటున్న పరిస్థితులను కళ్లకు కడు తోందన్నారు. వైకాపా పాలనలో గిరిజ నలకు సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. కనీసం మృతదేహాన్ని తర లించేం దుకు కూడా ఎటువంటి రవాణా సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమన్నారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో.. ఈ డోలీ మోతలతో సకాలంలో వైద్యం అందక గిరిజనల ప్రాణాలు గాల్లో కలసి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైకాపా పాలకులు ఈ సంఘటనకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. గిరిజనులను ఓటు బ్యాంకుగా వాడుకునే వారికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ప్రజా సమస్యలు పట్టని వైకాపా ప్రభుత్వాన్ని మరో మూడు నెలల్లో సాగు నంపుతారని మండిపడ్డారు. ఏజెన్సీ గ్రామాల్లో నిర్వహిస్తున్న మైనింగ్ కార్యకలాపాలు నేపథ్యంలో ప్రభుత్వానికి వచ్చే మైనింగ్ ఆదాయంతో గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, గృహనిర్మాణం, కొండపోడు పట్టాలు వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గిరిజనుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిరస్మరణీయులు

డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన

విశాలాంధ్ర - విజయనగరం : భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మహనీయుడని, భరత జాతికి ఆదర్శ ప్రాయుడు, చిరస్మర ణీయులని ఉమ్మడి విజయ నగరం జిల్లా సహకార మార్కె టింగ్ సొసైటీ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన అభివర్ణించారు. ఈ నెల 19వ తేదీన విజయవాడ స్వరాజ్ మైదా నంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ స్మృతివనాన్ని మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సుమారు 19 ఎకరాలలో దాదాపు 400 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అంబేడ్కర్ స్మృతివనం, కాంస్య విగ్రహావిష్కరణ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోతుందని ఆమె పేర్కొన్నారు. అంబేడ్కర్ విగ్రహం పాదపీఠంతో కలిపి 210 అడుగులు ఉంటుందని దేశంలోని అతిపెద్ద విగ్రహాలలో మూడోదిగా నిలుస్తుందని అన్నారు. స్మృతివనంలోని అంబేడ్కర్ ఎక్స్పీరియన్స్ సెంటర్, సుమారు 3 వేల మంది కూర్చోవడానికి వీలుగా మల్టీ కన్వెన్షన్ సెంటర్, లైబ్రరీ, మినీ థియేటర్, ఫుడ్ కోర్టు, చిన్నారులకు ప్లే ఏరియా, గార్డెన్లు, మ్యూజిక్ ఫౌంటెయిన్, వాటర్ ఫౌంటెయిన్లు కూడా సీఎం జగన్ గారు ప్రారంభి స్తారని వివరించారు. స్మృతివనం ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోనే అద్భుతమైన కళాఖండంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని, స్మృతివనాన్ని తీర్చిదిద్దారని, విజయవాడకే ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది హాజరవుతున్నారని తెలిపారు. అంబేడ్కర్ అంటే అందరి వాడని, ఆయన అందించిన రాజ్యాంగం వల్లే ప్రజలు స్వేచ్ఛ, సమానత్వాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే అంబేడ్కర్కు విశిష్ట స్థానం ఉందన్నారు. సామాజిక సాధి కారత, సమతుల్యతను సాధించడం ద్వారా అంబేడ్కర్ ఆశయ సాధనకు గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు చిత్త శుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పారు. ఆ మహనీయుని విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని డిసిఎంఎస్ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన విజ్ఞప్తి చేశారు.

పలుపత్ర ద్రావణంతో మొక్కజొన్న పంట సేద్యం

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలం, గరుగుబిల్లి గ్రామ రైతు ఆవాల సన్యాసప్పల నాయుడు తన 15 ఎకరాల అంటు మామిడి తోటకు పూతలో వచ్చే పురుగు నివారణకు గాను వేప, గానుగ, జిల్లేడు,ఉమ్మెత్త, సీతాఫలం మరియు విషముష్టి ఆకులు ఒక్కొక్క రకము 20 కేజీలు చొప్పున 600 లేటర్ల నీటిలో వేసి ఊర పెట్టారు దీనిలో 8 కేజీలు పచ్చిమిర్చి పేస్టు, 4 వెల్లుల్లి పేస్టు మరియు 4 కేజీలు పొగాకు రద్దును తే 04-1-2024 ధీ నుండి 13-1-24 వరకు ఊరబెట్టి ఉదయము మరియు సాయంత్రము పలు పత్ర ద్రావణము సవ్య దిశలో తిప్పగా తే 13 - 1- 2024 ధీ తయారైనది. ఈ పలుపత్ర ద్రావణము 6 లీటర్లను 100 లీటర్ల చొప్పున నీటిలో కలిపి మామిడి తోటలకు పిచికారి చేయడం జరిగింది. ఆ తర్వాత అదే డ్రమ్ముల్లో మిగిలిన ఆ ఘనపదార్థాలు మునిగే విధంగా నీటితో డ్రమ్ములను నింపడం జరిగింది. ఈరోజు అనగా తే 17-1-23 దీ వరకు ఊరబెట్టి ఈరోజు తన యొక్క మూడు ఎకరాల మొక్కజొన్న పంటకు ఆవాలు సన్యాస అప్పలనాయుడు మరియు ఆవాల వెంకటరమణ తన యొక్క ఎకరం మొక్కజొన్న పంట పెరుగుదలకు, తెగులకు మరియు ప్రధానంగా మొక్కజొన్న పంటను ఆశించే కత్తిరి పురుగు నివారణకు గాను ఒక లీటరు పలు పత్ర ద్రావ ణమును 10 లీటర్ల ద్రావణంలో కలిపి ముందస్తుగా పిచికారి చేయించడం జరిగింది. మొక్కజొన్నకే కాకుండా ఈ ద్రావణమును అన్ని రకాల పంటలకు వినియోగించిన బలవర్ధకముగాను, చీడపీడల నివారణీ గాను మరియు తెగుళ్ల నివారిణి గాను ఈ పలు ద్రావణముసమర్థవంతంగా పని చేస్తుందని గరుగు బిల్లి యూనిట్ ఇంచార్జ్ బూరాడ శ్రీనివాసరావు తెలియ చేశారు. రైతులు ప్ర కృతి వ్యవసాయ సేద్యము చేయుటకు గాను ఈ నెంబరుకు (9492940172 బూరాడ శ్రీనివాసరావు) సంప్రదించవచ్చునని తెలియజేశారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం స్థానిక ఆర్టిసి డిపో పరిసర ప్రాంతాల ప్రయాణికుల కోసం గురువారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విజయనగరం ఆర్టిసి డిపో మేనేజర్ జె. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు డైల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిపో పరిధిలో గల ప్రయాణికులందరూ ఎటువంటి సమస్యలున్నా ఫోన్ ద్వారా తెలిపి నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు. సమస్యలపై డిపో మేనేజర్ 9959225620, ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు.

ఈ నెల 22న ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషను జనవరి 22న విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ చాంబరులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంను నిర్వహించారు.ఈసమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జనవరి 22వ తేదీన ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. తరువాత కూడా నామినేషన్ల చివరితేదీ వరకు ఫారం-6 ద్వారా కొత్త ఓటర్లుగా చేరుటకు అవకాశం ఉంటుందని, వారి పేర్లను సప్లిమెంటరీ జాబితా ద్వారా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు, అడ్రసు మార్పు, ఒకేడోరునెంబరు తదితర సమారు తొంబది అయిదు వేల సవరణలు చేసి సరిదిద్దడంజరిగిందని తెలిపారు. శుద్ధమైన ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో ప్రతి విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లపై ప్రజలకు అవగాహన కల్పించుటకు జిల్లాలో శాశ్వత సెంటర్లు, మొబైల్ ప్రదర్శన వ్యాన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఎన్నికల

కార్యాలయం మరియు రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయం లేదా రెవెన్యూ సబ్-డివిజన్ అధికారుల వద్ద శాశ్వత సెంటర్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొబైల్ ప్రదర్శన వ్యాన్‌ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ వ్యాన్ షెడ్యూలు ముందుగా తెలియజేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రజలను పాల్గొనేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు మాట్లాడుతూ జనవరి 1, 2024 నాటికి ప్రతిపాదిత ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో నాలుగు నియోజక వర్గాలలో మొత్తం ఓటర్లు 7,70,525 మంది కాగా వారిలో 3,76,220 మంది పురుషులు, 3,94,240 మహిళలు, 65 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాపై జనవరి 17వ తేదీ వరకు వచ్చిన క్లైములు, అభ్యంతరాలను పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 186354 ఫారాలు స్వీకరించగా, వాటిలో 179811 ఫారాలు పరిష్కరించి ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని, 1262 ఆమోదం చేయడం జరిగిందని, 4991 తిరస్కరణకుగురి కాగా,290 పరిష్కరించవలసి ఉన్నదని తెలిపారు. ఈ సమావేశంలో బి.జె.పి. పార్టీ ప్రతినిధి పారిశర్ల అప్పారావు, టిడిపి ప్రతినిధి జి.వెంకటనాయుడు, సిపిఐ (ఎం) ప్రతినిధి రెడ్డి వేణు, బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి టి. వెంకటరమణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సిహెచ్. సంతోష్ కుమార్, ఎస్. ఉమామహేశ్వరరావు పాల్గొని జిల్లాలో చేపట్టిన ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తంచేసారు. ఓటరు జాబితా తయారీ ప్రకియలో ప్రతి విషయాన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం వలన ఓటరు జాబితా తయారీపై అనుమానాలకు అవకాశం లేకుండా పోయిందని, రాష్టంలోనే ఎటువంటి పిర్యాదులు రాని జిల్లాగా మన జిల్లా ఉందని, స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీలో కృషిచేసిన జిల్లా కలెక్టరుకు, జిల్లా యంత్రాగానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

ఘనంగా ముగిసిన సంక్రాంతి పండుగలు

విశాలాంధ్ర,సీతానగరం: మండలంలోని వాడ వాడలా గత నాలుగు రోజులుగా జరుగుతున్న సంక్రాంతి పండుగ వేడుకలు బుదవారంతో ముగిశాయి. ఆదివారం భోగి,సోమవారం సంక్రాంతి పండుగ, మంగళవారం కనుమ,బుదవారం ముక్కనుమలు ఆనందంగా జరిగాయి. ప్రతీఏటా మిగిలిన పండుగలు ఎలా జరిగిన సంక్రాంతి అంటే దూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసలకోర్చి స్వగ్రామాలకు రావడం, పితృదేవతలను పూజించడం, వారికి కొత్తవస్త్రాలు చూపడం,కుటుంబ సభ్యులతో కలిసి ముచ్చట్లతో ఆనందంగా గడపడం, ఆడపిల్లలను పిలవడం, పిండివంటలు చేసుకోవడం, అన్ని సమస్యలను ప్రక్కన పెట్టి నాలుగు రోజులు హాయిగా గడపడం సర్వత్రా కనిపిస్తుంది. చిన్నా పెద్దా కలిసి, పేద ధనిక తారతమ్యం లేకుండా అంతా గ్రామాల్లో కలవడం సంక్రాంతి పండుగనాడే జరుగుతుంది. కుటుంబాలన్నీ కలిసికట్టుగా ఒకేచోట పండుగ జరుపుకోవడం, కలసి ఒకపూట బోజనాలు చేయడం కూడా సంక్రాంతి పండుగ ప్రత్యేకతగా చెప్పవచ్చు.కనుమ, ముక్కనుమ రోజులలో అంతా కలిసికట్టుగా వూరిబయటకు వెళ్లి ముచ్చట్లుతో గడిపారు. ఎన్నో పండుగలు అంతరిస్తున్న నేటి రోజుల్లో సంక్రాంతి మూడురోజుల పండుగ అంతరించకుండా ఉండాలని అంతా కోరుకుంటున్నారు.గ్రామాల్లో రైతులకు ధాన్యంపంటలు చేతికి వచ్చే సంక్రాంతి సిరులనుతెచ్చే పండుగగా ఎల్లపుడూ ఆనందంగానే ఇలాగే జరగాలని అంతా కోరుకొంటున్నారు. వలస కూలీలు,ఉద్యోగులు,దేశ విదేశాలలో ఉండే వారు కూడా స్వగ్రామానికి కేవలం సంక్రాంతి పండుగకు మాత్రమే రావడం దీనికున్న ప్రత్యేకతగా చెప్పవచ్చు.గ్రామాల్లో సంక్రాంతి పండుగ లేకపోతే ఊహించడం కష్టమేమరి.

కొనసాగుతున్న అంగన్వాడి సిబ్బంది సమ్మె

విశాలాంధ్ర - సీతానగరం : మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరుతూ సమ్మె కొనసాగిస్తున్నారు.బుదవారం నాటికి 37వ రోజుకు అంగన్వాడీల సమ్మె చేరుకొనగా వారంతా నినాదాలుచేస్తూ సమ్మె కొనసాగిస్తున్నారు. ఈసందర్భంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్లు అదిరేదిలేదు, బెదిరేదిలేదన్నారు. సమ్మెలో పాల్గొని నిరసనను తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకట రమణ మాట్లాడుతూ నేటికీ 37 రోజులుగా సమ్మెలో పాల్గొని అంగన్వాడీల పోరాటం చారిత్రిక ఘట్టానికి నాంది పలికి అందరూ సమ్మెలో పాల్గొనడం ఒకవంతయితే ఇంకో పక్క పట్టుసడలని అంగన్వాడీల పోరాటం పాలకుల మొండి వైఖరికి తగిన గుణపాఠం భవిష్యత్తులో చెబుతుందన్నారు. నేటికీ రాష్ట్ర ప్రభుత్వం 6సార్లు చర్చలు పేరుతో సమస్యలు పరిష్కరించక పోగా, కక్ష సాధింపు చర్యలు పాల్పడుతూ ప్రభుత్వం నిర్బంధానికి పాల్పడడం, ప్రజాస్వామ్యానికి సిగు చేటని ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని, అంగన్వాడీలపై దుష్ప్ర చారాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు మరిశర్ల సునీత, అనురాధ, కుమారి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలో గల కృష్ణపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవిలు సొంత గ్రామమైన కృష్ణ పల్లి లో రోజంతా ముగ్గుల పోటీలు డూడూ బసవన్న గంగిరెద్దులు కోలాటం వంటి కార్యక్రమాల్లో చుట్టాలు బంధువులు స్నేహితులు రాజకీయ నాయకులతో ఎంతో సంతోషంగా గడిపామన్నారు ముగ్గుల పోటీల్లో పాల్గొని గెలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు గడిచిన పాత రోజులను గుర్తు చేసుకుంటూ సంక్రాంతి పండగంటే నెలరోజుల ముందు నుంచి సరదాలు సందల్లు ఉండేవని కొత్త బట్టలు కుట్టించుకోవడం గంగిరెద్దులు కోలాటాలు ముగ్గుల పోటీలు ఊరు బయటఉయ్యాలకట్టి ఊగడం వేకుజామనే మేలుకొలుపులు కొమ్మదాసరి గుద్దగంటోడు సంగిడి రాళు ఎత్తడం వంటి ఎన్నోకార్యక్రమాలు ఉండేవని ఈ రోజుల్లో ఆ ఆనవాయితీలు అలవాట్లు కనిపించడం లేదన్నారు నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దేవుని కోరుకుంటున్నాను అన్నారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. బుధవారం జగన్నాధ పురం లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మొదటి విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎప్పుడూ లేని విధంగా స్పెషలిస్టు వైద్యులను గ్రామాలకు, వార్డులకు పంపి వైద్య పరీక్షలు నిర్వహించడంతో ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదే స్ఫూర్తితో ప్రస్తుతం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆరు నెలల పాటు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు అని జూన్ నెలాఖరు వరకూ ఆరు నెలల పాటు కొనసాగేలా ప్రణాళిక రూపొందించారు అని, దీనికి అనుగుణంగా స్పెషలిస్టు వైద్యులను, వైద్యాధికారులను నియమించారని తెలిపారు. జీవనశైలి వ్యాధులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని రక్తపోటు, మధుమేహం, హైపోథైరాయిడ్, రక్తహీనత, గర్భకోశ వ్యాధుల వంటి వాటిపై ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్నారు. అలాంటి వారిని గుర్తించి వైద్యులతో చికిత్స అందిస్తున్నారని అవసరమైతే మందులు ఇంటికే తీసుకుని వెళ్లి అందిస్తున్నారు అని ఎమ్మెల్యే తెలిపారు. రోగులు క్రమం తప్పకుండా మందులు వాడేలా సురక్ష కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. శిబిరంలో అందుబాటులో లేని మందులను సీడీఎస్ యాప్లో నమోదు చేసి, రోగి పేరు, చిరునామా తెలియజేస్తూ, నేరుగా పోస్టు ద్వారా వారి ఇంటికే చేరేలా ఏర్పాటు చేశారు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఖరీదైన మందులు సైతం పోస్టు ద్వారా ఇంటికే చేరుతూండటం విశేషం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు చైర్పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, వైద్యాధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు తెలుగు యువత ఆత్మీయ విందు

విశాలాంధ్ర - కురుపాం : అంగన్వాడీ దీర్ఘకాలిక సమస్యలు పై గత 37రోజులుగా చేపడుతున్న నిరసన దీక్షలకు మద్దతు గా మాజీ ఎఎంసి చైర్మన్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ దీక్షా శిబిరానికి వెళ్ళి బుధవారం సంఘీభావం తెలిపారు.సంక్రాంతి , కనుమ పండుగ లెక్క చేయకుండా పోరాటం చేస్తున్న అంగన్వాడీ లకు ఆత్మీయ విందు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ మాట్లా డుతూ మోసపూరిత హామీ లు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీ సమస్యలు గాలికి వదిలేశారన్నారు.గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్వాడీ జీతాలు 7వేలరూపాయలు నుంచి 10500/-కు పెంచి అండగా నిలిచారని అన్నారు. 37 రోజుల సుదీర్ఘ పోరాటం చేస్తున్న కనీసం స్పందించక పోవడం మొండి వైఖరికి నిదర్శనం అని అన్నారు.రానున్న ఎన్నికలులో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కురుపం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొండయ్య, జనసేన నాయకులు వంశీ, బోటు గౌరీ, లైలా, చంటి, గవరయ్య, మురళి, రాజు, గంగులు, త్రినాద మరియు నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు

ఖరీఫ్ ధాన్యం సేకరణపై అధికారులతో సమీక్షించిన మంత్రి బొత్స

విశాలాంధ్ర - విజయనగరం : ప్రస్తుత ఖరీఫ్ సీజనులో జిల్లాలో ధాన్యం సేకరణలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు లోనుకాకుండా తాము పండించిన ధాన్యం విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యంకు వెనువెంటనే చెల్లింపులు చేయడం, వారికి మంచి గిట్టుబాటు ధర లభించడంతో వారంతా సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకున్నారని మంత్రి పేర్కొన్నారు. దీనితోపాటు ప్రభుత్వ పథకాలు వారికి అందడంతో ఆనందంగా సంక్రాంతిని తమ కుటుంబాలతో జరుపుకున్నట్టు చెప్పారు. ఖరీఫ్ సీజనులో ధాన్యం సేకరణ ప్రక్రియ జరుగుతున్న తీరుపై మంత్రి బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, పౌరసరఫరాల సంస్థ డి.ఎం. మీనా కుమారి, డి.ఎస్.ఓ. మదుసూధన్, వ్యవసాయశాఖ జె.డి. వి.టి.రామారావు, డి.సి.ఓ. రమేష్, మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ధాన్యం సేకరణ జరుగుతున్న తీరును కలెక్టర్, జె.సి.లు మంత్రికి వివరించారు. రైస్ మిల్లర్లు తమ సమస్యలపై మంత్రికి వివరించగా ఆయా అంశాలపైన మంత్రి అధికారులతో సమీక్షించారు. ఏదైనా మండలం నుంచి వచ్చిన ధాన్యం అక్కడ మిల్లులకు కేటాయించగా మిగిలిన తర్వాతే ఇతర మండలాలకు తరలించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజనులో 3.40 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికి గాను ఇప్పటివరకు 2.67 లక్షల టన్నులు రైతుల నుంచి సేకరించడం జరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి గాను రూ.400 కోట్లు వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. జిల్లాలో వ్యవసాయ శాఖ చేపట్టిన ఇ- క్రాప్ నమోదు ఆధారంగా వరి పంట దిగుబడిని అంచనా వేసి స్థానిక వినియోగానికి పోను 3.40 లక్షల టన్నులు మార్కెట్‌కు వస్తుందని జిల్లా అధికారులు అంచనా వేసినట్టు మంత్రి వెల్లడించారు. ఈ మేరకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ధాన్యం సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో నిర్ణయించిన లక్ష్యం మేరకు మరో 82 వేల టన్నులు సేకరణ చేయాల్సి వుందని, దీనిని కూడా త్వరగా చేపట్టేలా ఆదేశాలిచ్చామన్నారు. రాజాం, ఎస్.కోట నియోజకవర్గాల పరిధిలో పంట రాక ఆలస్యమైన కారణంగా ఆ ప్రాంతాల నుంచి సుమారు 50 వేల టన్నులు రావలసి వుందని, ఈ నెలాఖరు నాటికి ఆ పంట కూడా వచ్చే అవకాశం వుందన్నారు. దీనికి అదనంగా ఈ ఏడాది నిర్వహించిన పంటకోత ప్రయోగాల ప్రకారం అదనపు దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ అంచనా వేసినందున అదనపు ధాన్యం సేకరణ అవసరమవుతుందని భావించి మరో 30 వేల టన్నుల ధాన్యం సేకరణకు అనుమతి ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదనలు సమర్పించనున్నట్టు మంత్రి చెప్పారు.

అంబేద్కర్ స్మృతివనం ప్రారంభానికి బడుగు బలహీనవర్గాల వారంతా తరలి రావాలి

రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ స్వరాజ్య మైదానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లాలోని బడుగు బలహీన వర్గాల ప్రజానీకం తరలి రావాలని మంత్రి బొత్స సత్యనారాయణ పిలుపు నిచ్చారు. చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ ఈనెల 19న జరిగే ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పాల్గొన్నారు.

పోలమాంబ అమ్మవారికి వెండి వక్షస్థలం విరాళం

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో ఉత్త రాంధ్ర ఇలవేల్పు ఆరాధ్య దేవత ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత అయిన శ్రీ శ్రీ శ్రీ సంబర పోలమాంబ అమ్మవారు చదురు గుడి అమ్మ వారికి భక్తులు వెండి వక్షస్థలం విరాళంగా ఇచ్చి ఉన్నారు. పెందుర్తి వాస్తవ్యులు సాయికిరణ్- రమ్యకీర్తి దంపతులు 1కేజీ 600 గ్రాములు తూకం, సుమారు విలువ 1,60,000 విలువగల వెండి వక్షస్థలం విరాళంగా ఇచ్చి ఉన్నారు. ముందుగా వెండి ఆభరణమును మంగళ వాయిద్యములతో ఊరేగింపుగా ఆలయ మండపం వద్దకు తెచ్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, తదుపరి చదురుగుడి అమ్మవారికి అలంకరణ చేయడమైనది. తదుపరి భక్తులకు ప్రసాద వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వి.వి.సూర్యనారాయణ, మాజీ చైర్మన్ శ్రీ పూడి దాలినాయుడు, పాడుపురెడ్డి సన్యాసినాయుడు, గంజి బుచ్చినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

ఎస్సీ కమీషన్ సభ్యురాలు జయమణి

విశాలాంధ్ర - సీతానగరం : విజయవాడలోని ప్రధాన కేంద్రంలో ఈనెల 19న నిర్వహించ నున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు వేలాదిగా తరలిరావాలని రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యురాలు, పార్వతీ పురం మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణి, జిల్లా ఎస్సీ ఉద్యోగుల సంఘం సభ్యుడు సవరపు రామారావులు పిలుపు నిచ్చారు. బుదవారం వారిస్వగ్రామం పెదభోగిలిలో మాట్లా డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎత్తైన 125 అడుగుల విగ్రహం రాష్ట్ర రాజదానిలో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.విజయవాడ నడిబొడ్డున స్వరాజ్య మైదానంలో నిర్మించిన సామాజిక న్యాయ మహాశిల్పం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేనని, అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రని వారు తెలిపారు. నిమ్న వర్గాలు అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్మో హన్రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు.శుక్రవారం విజయ వాడలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ లక్షలాది మంది వచ్చేం దుకు అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని తెలిపారు.

అంగన్వాడీల జీతాలు పెంపు సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : అంగన్వాడీల జీతాలు పెంపు సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ సూచించారు. శృంగవరపుకోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 37వ రోజుకి చేరుకుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మద్దిల రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంతో అంగన్వాడి యూనియన్ల ముఖ్య నాయ కులతో చర్చలు సానుకూలంగా జరపకుండా ఆర్థిక పరమైన విషయాన్ని ఎక్కడ చర్చించకుండా జులై తరువాత వేతనాలకు సంబంధించి ఇతర డిమాండ్ల విషయంపై మాట్లాడదాంలే అని డొంకతిరుగుడు మాటలు చెబుతున్నా రన్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నటువంటి మాటలు లిఖితపూర్వకంగా జీవో రూపంలో ఇవ్వాలని కోరారు. తరువాత ఈ ప్రభుత్వం వస్తుందని గ్యారెంటీ ఏమైనా ఉందా ఒకవేళ ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వేరే ప్రభుత్వం ఇస్తాదని గ్యారెంటీ ఏమిటని ప్రశ్నించారు. జీవో రూపంలో లికిత పూర్వకంగా ఇవ్వండని అంగన్వాడి సంఘాల ప్రతినిధులు మంత్రివర్గానికి చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికీ 37 రోజులు కావస్తున్న ఆరుదఫాలుగా ప్రభుత్వం చర్చలకు పిలిచి సానుకూలంగా వ్యవహరించ లేదని గుర్తు చేశారు. ఈ విషయాన్ని అంగన్వాడీలు న్యాయబద్ధంగా సమ్మెచేపడుతుంటే వారిపై ఏస్మా ఉపయోగించడం జీవోనెంబర్ 2ని తీసుకొచ్చి ఎవరిని బెదిరిస్తారన్నారు. ప్రభుత్వం దిగి రాకుంటే ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు యూనియన్ అనుబంధ సంఘం అంగన్వాడి ప్రాజెక్టు లీడర్ డి.శ్యామల, డి.జయలక్ష్మి, ఏఐటీయూసీ అనుబంధ సంఘం అంగన్వాడీ ప్రాజెక్టు లీడర్స్ వి.మాణిక్యం, కే సుశీల తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు అండగా కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అయ్యన్న పేటలోని చెంచుల కాలనీలో సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పో యిన బాధితులకు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అండగా నిలిచారు. బుధవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకున్న ఆమె అగ్ని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దు భరోసా ఇచ్చారు. బాధితులకు అన్ని విధాలా ఆదుకుంటామని ధైర్యాన్ని ఇచ్చారు. తక్షణ సహాయం కింద బియ్యాన్ని, బట్టలను, కొంత నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెంచుల కాలనీలో ఆరు ఇల్లు దగ్ధం కావడం విచారకరమని అన్నారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులు నిశ్చేష్టులవుతారని, ఆ సమయంలో వారికి అండగా నిలిచి ధైర్యాన్ని ఇవ్వాలన్నదే తమ అభిమతమని అన్నారు. బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడమే కాకుండా ఇల్లు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ప్రజా ప్రతినిధులుగా తమ విధని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వైసిపి ఇన్చార్జ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని 37 రోజులుగా అంగన్వాడీలు నిరసన

విశాలాంధ్ర - బెలగాం : అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని 37 రోజులుగా మా సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన నోటీసులపై పార్వతీపురం అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీలు ప్రదర్శన చేస్తూ నిరశన తెలిపారు. సమ్మె చేస్తున్న వారికి ప్రభుత్వం నోటీసులు ఇచ్చి బెదిరింపు చర్యలకు పాల్పడటం మేము భయపడమని, తాటాకు చప్పుళ్ళకు బెదిరేది లేదని అన్నారు. పార్వతీపురం అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీల యూనియన్ జిల్లా కార్యదర్శి గంటా జ్యోతి, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, అంగన్వాడి ప్రాజెక్టు లీడర్ మర్రాపు అలివేలు, సాలూరు గౌరీమణిల ఆధ్వర్యంలో బుధవారం సమ్మె శిబిరం వద్ద నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు నినాదాలు ఇస్తూ ప్రదర్శన చేసి అనంతరం ఐసిడిఎస్ ఆఫీసు వద్ద నిరశన తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ పిఓ శ్రీనివాసరావుకు షోకాజ్ నోటీస్ పై సంజాయిషీ ఇస్తూ వివరణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ కె. రాజేశ్వరి, ఎం. గౌరీ, జయలక్ష్మి, రాజేశ్వరి, జ్యోతి, ధర్మవతి, అధిక సంఖ్యలో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీలు పాల్గొన్నారు.

బాల కేంద్రంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రాథమిక విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా బాల కేంద్రంలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్టు సంస్థ సూపరింటెండెంట్ బొర్రా శ్రీనివాసరావు పేర్కొన్నారు. పట్టణంలోని మహారాజా సంస్కృత ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఈ బాల కేంద్రంలో ప్రవేశాలకు 5నుండి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలు అర్హులని తెలిపారు. సంవత్సరానికి 50 రూపాయలు ఫీజు చెల్లించి విద్యార్థులు బాలకేంద్రంలో చేరవచ్చునని, వీరికి శాస్త్రీయ గాత్ర సంగీతం, శాస్త్రీయ భరతనాట్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కోర్సులలో చేరేందుకు ఉత్సాహవంతులైన విద్యార్థిని, విద్యార్థులు పట్టణంలోని స్టేడియం రోడ్లో గల మహారాజా ప్రభుత్వ సంస్కృత ఉన్నత పాఠశాల కు ఆదివారం మినహా నేరుగా వచ్చి గాని, 94415 72195 నెంబర్ కు గాని ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6.30 గంటల వరకు సంప్రదించవచ్చునని సూచించారు.

రిటైర్డ్ హెచ్ఎం అన్నాజీరావు మృతి

విశాలాంధ్ర - జామి : జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి అనంతరం డిప్యూటీ డిఇవోగా రిటైర్ అయిన సిహెచ్.వి.అన్నాజీరావు మృతి చెందారు. ఆయన జామి హైస్కూల్లో 1991నుంచి 1996 వరకు హెచ్ఎంగా పనిచేసి స్థానికంగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చిదిద్దారు. ఆయన శిష్యులు వందలాదిమంది నేడు అనేక రంగాలలో స్థిరపడ్డారు. ప్రస్తుతం విజయనగరం లోని పద్మావతినగర్‌లో నివాసముంటున్న ఆయన పదవీవిరమణ అనంతరం ఇంట్లో ఖాళీగా ఉండలేక ప్రవేటు పాఠశాలలలో విద్యాభోదన చేస్తున్నారు.

గొప్ప పర్యాటక కేంద్రంగా రూపొందనున్న డా.అంబేద్కర్ స్మృతివనం

ఈనెల 19న ప్రారంభోత్సవానికి అంతా తరలిరావాలి
రాష్ట్ర ఎస్.సి. కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్

విశాలాంధ్ర - విజయనగరం : రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ స్వరాజ్ మైదానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ స్మృతివనం, విగ్రహావిష్కరణకు జిల్లా ప్రజానీకం పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ కోరారు. జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం నగరానికి వచ్చిన ఎస్.సి.కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ స్థానిక జిల్లాపరిషత్ అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలోనే కనీవినీ ఎరుగని రీతిలో అన్ని రకాల వసతులతో విజయవాడ నడిబొడ్డున 20 ఎకరాల విస్తీర్ణంలో అత్యంత విలువైన ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న డా.అంబేద్కర్ స్మృతివనం గొప్ప పర్యాటక కేంద్రంగా రూపొందబోతోందని పేర్కొన్నారు. యీ స్మృతివనంలో 3 వేల మంది కూర్చొనేందుకు వీలుగా మల్టిపర్పస్ కన్వెన్షన్ హాలు, 2 వేల మంది కూర్చొనేందుకు వీలుగా ఓపెన్ ఎయిర్ థియేటర్, 10 వేల పుస్తకాలతో భారీ గ్రంథాలయం వంటివి ఏర్పాటు కానున్నట్టు తెలిపారు. దేశంలోని 140 కోట్ల ప్రజలకు సమాన హక్కులు కల్పించి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం తన రాజ్యాంగం ద్వారా అందించిన మహానీయుడని చెప్పారు. రాష్ట్ర ప్రజలంతా పెద్ద ఎత్తున తాము పాల్గొనడంతో పాటు తమ మిత్రులు, తెలిసినవారంతం లక్షలాదిగా యీ కార్యక్రమంలో పాల్గొనేలా సోషల్ మీడియా, మొబైల్ ఫోన్‌ల ద్వారా యీ సందేశాన్ని చేరవేయాలని కోరారు. డా.అంబేద్కర్ విగ్రహం సమా నత్వానికి, స్వేచ్ఛకు, విజ్ఞానానికి చిహ్నమని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రామానందం, ఎస్.సి. కార్పొరేషన్ ఇ.డి. సుధారాణి, డి.ఎస్.పి. గోవిందరావు, జిల్లా ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ కమిటీ సభ్యుడు బొంగ భానుమూర్తి, నగర కార్పొరేటర్ దాసరి సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఎస్.సి.కమిషన్ చైర్మన్ ను కలసిన జిల్లా కలెక్టర్, ఎస్.పి. జిల్లా పర్యటన నిమిత్తం బుధవారం నగరానికి చేరుకున్న రాష్ట్ర ఎస్.సి. కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ స్థానిక జిల్లాపరిషత్ అతిథిగృహంలో కలిశారు. జిల్లాలో ఎస్.సి.ల రక్షణ, వారి సంక్షేమానికి సంబంధించి జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై వారు చైర్మన్‌తో చర్చించారు. ఎస్.సి.లు ఏదైనా సమస్యను విన్నవించుకోవడానికి అధికారుల వద్దకు వచ్చినపుడు వారి సమస్యలను సావధానంగా ఆలకించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పలువరు దళిత సంఘాల ప్రతినిధులు ఎస్.సి.కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రాలు అందజేశారు.

నేడు వీలుపర్తిలో శ్రీనేరెళ్ల పైడి మాంబతీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వీలుపర్తి గ్రామస్తుల ఇల వేల్పుగా పూజలందు కుంటున్న శ్రీనేరెళ్ల పైడి మాంబ అమ్మవారి తీర్థ మహెూ త్సవం గురువారం వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 6గంటల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి మహిళా కోలాటాలు ప్రదర్శిస్తారు. అలాగే సాయంత్రం 4గంటల నుంచి తీర్థంలో డాన్స్ బేబీ డాన్స్ నృత్య ప్రదర్శనలు జరుగుతాయి. అలాగే రాత్రి 8గంటల నుంచి గ్రామంలో మరో డాన్స్ బేబీ డాన్స్ నృత్య బృందం వారిచే నృత్య ప్రదర్శనలు జరుగుతాయి. ఈ తీర్థ మహెూత్సవంను గ్రామ సర్పంచ్ శానాపతి లీల,అప్పారావు దంపతులు, ఉపసర్పంచ్ గోకేడ అచ్చం నాయుడు (మద్దాలు), గ్రామ పెద్దలు, ప్రజలందరి సారథ్యంలో వైభవంగా జరుగనుంది.

టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం నియోజకవర్గంలో, జియ్యమ్మవలస మండలంలో తుంబలి పంచాయితీ గంగంపేట, చినతుంబలి గ్రామాల నుండి వైఎస్సార్సీపీ పార్టీని వీడి తెలుగు దేశం పార్టీలోకి సుమారు 50 కుటుంబాలు మాజీ మంత్రి వర్యులు, ప్రియమతమ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు మరియు కురుపాం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి తోయక జగదీశ్వరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ అదికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, జియ్యమ్మవలస మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు మరియు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వెంకంపేట గ్రామంలో కాలువలు శుభ్రం చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండల ంలో గల వెంకంపేట గ్రామంలో దగ్గరుండి కాలువలు పూడికలు మురుగునీరు తీయిస్తున్న గ్రామ సర్పంచ్ తీల కృష్ణారావు. వివరాలు ఇలా ఉన్నాయి పండగ సందర్భంగా వెంకంపేట గ్రామానికి విచ్చేసిన చుట్టాలు బంధువులకు గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్రామములో కాలువలు మురుగునీరు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కలుపు మొక్కలు తీయించి శుభ్రపరిచామని వీధిలైట్లు వేయించామని గ్రామ సర్పంచ్గా ఈ పని చేయడం నా బాధ్యతని అన్నారుజ

బోరు బావిలో మోటార్ ఏర్పాటు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని బానాది గ్రామంలో గల జగనన్న కాలనీలో ప్రభుత్వం చేతి బోరుబావినీ ఏర్పాటు చేసినప్పటికి అవసరమైన నీరు పుష్కలంగా అందక పోవడంతో ఇళ్ళ నిర్మాణ లబ్ధి దారులు, నివాసితులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. దాంతో గ్రామ సర్పంచ్ కర్రి యశోద స్పందించి లబ్ధిదారులు పడుతున్నఇబ్బందులను గుర్తించారు.వారి తాగునీటి ఇక్కట్లను తొలగించేందుకు నడుం బిగించిన సర్పంచ్ పంచాయతి నిధులను వెచ్చించి మోటార్ ను కొనుగోలు చేసి చేతి పంపులో అమర్చారు.దాంతో ఇకపై డైరెక్ట్ పంపింగ్ ద్వారా తాగునీటి సరఫరా సక్రమంగా చేసుకోవాలనీ సూచించారు. సర్పంచ్ కర్రి యశోద తీసుకున్న చొరవ పట్ల జగనన్న కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

19న జిల్లాలో జన్ భగీధరి కార్యక్రమం : జాయింట్ కలెక్టర్ గోవిందరావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లాలో జన్ భగీధరి కార్యక్రమం ఈ నెల 19వ తేదిన నిర్వహించడం జరుగుతుందని, దీనిని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు అన్నారు. జన్ భగీదరి కార్య క్రమంపై బుధవారం జిల్లా కలెక్టర్ కార్యా లయంలో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 19వ తేదీన విజయవాడలో 125 అడుగుల ఎత్తు గల విగ్రహావిష్కరణ జరుగుతుందని అందులో భాగంగా జన్ భగీదరి కార్యక్రమంను జిల్లాలో 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19వ తేదీ ఉదయం 7 గంటలకు సెయింట్ పీటర్స్ పాఠశాల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు మారథాన్ జరుగుతుందని, అనంతరం మానవహారం ఉంటుందని అన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని యువత పెద్ద ఎత్తున రక్త దానంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉదయం 11 గంటల నుండి ఐటిడిఏ గిరిమిత్ర సమావేశ మందిరం ప్రాంగణంలో అంబేద్కర్ జీవిత చరిత్రపై ఛాయా చిత్ర ప్రదర్శన, సిగ్నేచర్ కాంపెయిన్, సభ జరుగుతుందని ఆయన వివరించారు. గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. సామాజిక న్యాయం అవగాహన కార్యక్రమం భారీ ఎత్తున చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటేశ్వర రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా ప్రజా రవాణా అధికారి టివిఎస్ సుధాకర్, మునిసిపల్ కమీషనర్ జె.రామఅప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రెండు రోజుల పాటు మండల స్థాయి జిపిడిపి శిక్షణ

విశాలాంధ్ర - సీతానగరం : నేటి నుంచి రెండు రోజుల పాటు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులకు, ఉప సర్పంచులకు, ఎంపీటీసీలకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మలు తెలిపారు. బుదవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అంతా వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వీరి శిక్షణ పూర్తయ్యాక మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డుసభ్యులకు, మిగిలినసచివాలయ సిబ్బందికి, విఓ సభ్యులకు (గ్రామ పంచాయతీకి 3-5 మంది చొప్పున) ఒక్క రోజు మాత్రమే శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషర్ ఉత్తర్వులు జారీ చేశారని వారు తెలిపారు.

కాసాపేటలో వీక్షిత్ భారత్ కార్యక్రమం : మండలంలోని బుదవారం సాయంత్రం వీక్షిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ వర్మ, సర్పంచ్ తేలు సత్యం మాస్టారు, సెక్రెటరీ మురళి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం ప్రత్యక్ష ప్రసారం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అయోధ్యలో రామ మందిర ప్రారంభ మహెూత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రదర్శించే ప్రత్యేక కార్యక్రమాన్ని ఈనెల 22వ తేదీన ఉదయం 9 గంటల నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, వైసిపి యువజన నాయకులు ఈశ్వర్ కౌశిక్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవంతో పాటు శ్రీరామ చంద్ర ప్రభువు యొక్క విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో, ఆ అద్భుత ఘట్టాన్ని ప్రతి ఒక్కరికి మరింత భక్తి భావంతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రదర్శించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గురజాడ కళా భారతిలో ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రామనామ సంకీర్తనలతో పాటు రామనామం హెూరెత్తించే విధంగా ప్రాంగణమంతా పెద్దపెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అయోధ్యలో జరిగే అద్భుత ఘట్టాన్ని ప్రత్యేక్ష ప్రసారం ద్వారా వీక్షించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే ప్రసాద వితరణ కార్యక్రమాలను కూడా చేపడుతున్నామన్నారు. కావున రామ భక్తులు, ప్రజలు, పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బొట్టా దీపక్, అభిషేక్, గుణశేఖర్, ఎంఎల్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎగోటివలస, గెడ్డలుప్పి గ్రామాల్లో వీక్షిత్ భారత్

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర ముమ్మరంగా సగురువారం సీతానగరం మండలం లోని ఎగోటి వలస, గెడ్డ లుప్పి గ్రామ పంచాయతీలలో జరిగింది. వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వివిధ విభాగాల నుండి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైద్య శిబిరాలు నిర్వహించి సాధారణ వైద్య పరీక్షలు మాత్రమే కాకుండా క్షయ, సికిల్ సెల్ ఎనీమియా వంటి వాటిని గుర్తించుటకు వైద్య పరీక్షలు చేయడం జరుగుతోంది. ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన క్రింద నమోదు, వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా స్థానికంగా ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాల్లో గెలుపొందిన మహిళలకు, విద్యార్థులకు, క్రీడాకారులకు, కళాకారులకు గ్రామ సభలలో భాగంగా సత్కరించారు. డ్రోన్ ప్రదర్శనలు, స్వయం సహాయక సంఘాల ప్రదర్శనలు, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మంది రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఇందులో భాగంగా జరిగాయి. అయుష్మాన్ కార్డులను పంచాయతీలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ,సర్పంచులు, ఎంపీటీసీలు,సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు

విశాలాంధ్ర - సీతానగరం : మండల స్థాయిలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడలు మండలంలోని జోగమ్మపేటలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల మైదానంలో, సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బుదవారం నిర్వ హించారు. ఇప్పటికే 21గ్రామ సచివాలయంలలో పూర్తి చేసి ఇప్పుడు మండల పరిధిలో జరుగు తున్నాయి. ఆడుదాం ఆంధ్రాలో క్రీడలు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్ మింటన్, ఖోఖో, కబడ్డీ ఆటలు జరుగుతున్నాయి ఎంపిడిఓప్రసాద్ చెప్పారు. మండల స్థాయిలో జరుగుతున్న క్రీడలను ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిడిఓ ప్రసాద్, తహశీల్దార్ ఎన్వీరమణ, ఎస్ఐ ఎం.రాజేష్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణ, సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ సచివాలయంల సిబ్బంది, సెక్రటరీలు కూడా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గ స్థాయిలో ఈనెల 22 తరువాత ప్రారంభం జరుగుతాయని ఎంపిడిఓ ప్రసాద్ తెలిపారు. ఆంద్రా క్రీడలకు అనూహ్య స్పందన లభిస్తోందని తెలిపారు.

ధనుర్మాసంలో పూర్వీకులను స్మరించడంలో జంగాలు, దాసర్లు పాత్ర కీలకం

విశాలాంధ్ర - సీతానగరం : సంక్రాంతిపండుగ నెలరోజుల ముందునుండి ధనుర్మాస ప్రారంభంనుండి సంక్రాంతి పండుగ హడావుడి స్పష్టంగా కనిపిస్తుంది. భక్తి శ్రద్ధలతో ధనుర్మాస పూజలు చేయడం ఆలయాల్లో ప్రత్యేకగా ఉంటుంది. దీంతో పాటు కుటుంబాల్లో మరణించిన పెద్ద వారిని స్మరించుకుని వారిని పేరు పేరున పొగడటానికి జంగాలు, దాసర్లు ఇంటింటికి కేవలం ఈనెల రోజుల్లోనే వస్తుంటారు. వారు గంటపట్టుకొని ఇంటికిరాగానే ఇంటిల్లపాది వారిదగ్గరకువచ్చి పళ్ళెంలో బియ్యం,కూరగాయలు, పళ్ళు, దక్షిణపెట్టి మృతిచెందిన పూర్వీకులగూర్చి పేరుపేరున పొగడ్తలు చేపించి వారిని స్మరించుకోవడం గమనార్హం. దీనివల్ల నేటి పిల్లలకు కూడా వారి కుటుంబ సభ్యుల తాతలు, ముత్తాతలు, వంశ పెద్దలు తెలుసుకోవడం జరుగుతోందని పలువురు చెప్పడం గమనార్హం.

వైయస్సార్ ఆసరా నాలుగో విడత ప్రారంభం

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో 44 సంఘాలు వివోఏలు అన్ని గ్రామ సంఘాలను కలుపుకొని వైయస్సార్ లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి కుంకుమ బొట్టు పెట్టి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం ఈనెల 17, 18వ తేదీన ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా 19 మరియు20 తేదీ న స్వయం సహాయక సంఘాల స్థాయి ఓరియంటేషన్ల మరియు వైయస్సార్ ఆసరా మొత్తాన్ని జమ చేయడం, బ్యాంకులకు సమర్పించడం, స్వయం సహాయక బృంద తీర్మానాన్ని పొందడం. ఈ కార్యక్రమంలో భాగంగా 21 మరియు 22వ తేదీన స్వయం సహాయక బృంద సభ్యులందరికీ ఓరియంటేషన్ ఈ కార్యక్రమం జరపబడును.